


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం, 13 ఆగస్టు 2024 పేజీలు : 4


# బౌద్ధ స్థూపాన్ని ప్రఖ్యాత పర్యాటక కేంద్రంగా మారుద్దాం..

**ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, డిప్యూటీ సీఎం, మంత్రులతో కలిసి పరిశీలన**

క్రీ.శ. ఒకటో శతాబ్ద కాలానికి చెందిన నేలకొండపల్లి వద్ద గల బౌద్ధ క్షేత్రాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్ తో కలిసి బౌద్ధ స్తూపం చుట్టూ తిరిగి.. అక్కడి పరిసరాల్లో కలియతిరిగి పరిశీలించారు. ఆర్కియాలజీ డిప్యూటీ డైరెక్టర్, అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నారు. పర్యాటకులను, బౌద్ధ భిక్షువులను ఆకట్టుకునేలా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని, అందుకు అనుగుణంగా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాల్సి ఉందని అన్నారు. ఇక్కడి స్థూపం దక్షిణ భారతదేశంలోనే అతి పెద్దది కావడం విశేషమని, శతాబ్దాల చరిత్ర కలిగిన దీని ఆనవాళ్లు పదిలంగా ఉండేలా పనులకు ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ క్షేత్రం వెంట ఉన్న చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి.. సందర్శకులు, పర్యాటకులను ఆకట్టుకోవచ్చని అన్నారు. ఉప ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు, ఎంపీ స్వయంగా ఈ ప్రాంతానికి వచ్చి.. పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తామని అభయం ఇవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఖమ్మం/ తల్లాడ / నేలకొండపల్లి(అక్షరంన్యూస్)



2లో

## వైరా పర్యాటక కేంద్రం అభివృద్ధికి
# పెద్ద ఎత్తున నిధులు

- వైరా నుండి తల్లాడ కు పర్యటక కేంద్రం మీదుగా రోడ్డు నిర్మాణం చెపడతాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్):** వైరా పర్యాటక కేంద్రం అభివృద్ధి కి పెద్ద ఎత్తున నిధులు వైరా నుండి తల్లాడ కు పర్యటక కేంద్రం మీదుగా రోడ్డు నిర్మాణం చెపడతాం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.. ఖమ్మం జిల్లా పర్యటక కేంద్రాలల్లో వైరా రిజర్వాయర్ పర్యాటక కేంద్రం రాష్ట్రవ్యాప్తంగా గుర్తుండేలా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ,పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వైరా రిజర్వాయర్ వద్ద డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ తో కలిసి మాట్లాడుతూ వైరా రింగ్ రోడ్డు నుండి రిజర్వాయర్ మీదగా తల్లాడ మండలం రెడ్డిగూడెం మీదుగా తల్లాడకు రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా మిగతా2 లో..



## మున్సిపాలిటీలుగా..
# అప్ గ్రేడ్ చేశారంతే...!!!

**పెద్దపల్లి, అక్షరం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత అధికార వికేంద్రీకరణ తో పాటు పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన తో పాటు జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను మున్సిపాలిటీగా, నగర పంచాయతీలుగా అప్ గ్రెడ్ చేసింది. గ్రామాల నుండి పట్టణాలుగా మారడంతో తమ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశించిన ప్రజలకు నిరాశ ఎదురయింది. మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసిన ప్రభుత్వం పరిపాలనకు అవసరమైన కమీషనర్ తో పాటు కీలకమైన టౌన్ ప్లానింగ్ అధికారి, ఏఈ, శానిటరీ ఇన్స్పెక్టర్, అకౌంటెంట్ పోస్టులు మంజూరు చేయలేదు. ప్రస్తుతం ఇన్చార్జిలతో నెట్టుకు రావడంతో కొత్త మున్సిపాలిటీలలో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తమంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు ఉన్నాయి. 2018లో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 59 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలను ఏర్పాటు చేయగా, ఇటీవల జిల్లాగా ఉన్న ఆసిఫాబాద్ ను కూడా మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసింది. తెలంగాణలోని కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మంథని, సుల్తానాబాద్, ధర్మపురి, రాయికల్, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి.

- నూతన మున్సిపాలిటీలలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తం
- కమిషనర్ సహా కీలక పోస్టులన్నీ ఖాళీలే...!! ఇన్చార్జిలతో నెట్టుకోస్తున్న వైనం..!
- పట్టణాలుగా మారిన అభివృద్ధి అంతంత మాత్రమే..

2లో..

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు
# త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** ఈనెల 15న ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, వైరాలో చేపట్టనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమై పర్యటన మిగతా2 లో..

# పకడ్బందీగా గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితా రూపకల్పన

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ముసాయిదా ఓటర్ జాబితా రూపకల్పన పై సంబంధిత అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

2లో



# బౌద్ధ స్థూపాన్ని ప్రఖ్యాత పర్యాటక కేంద్రంగా మారుద్దాం..

(మొదటి పేజీ తరువాయి)

**భక్త రామదాసు గృహ సందర్శన**

తెలుగు వాగ్గేయకార ఆద్యులు, భద్రాచల శ్రీ సీతారామ దేవస్థానం నిర్మించిన భక్త రామదాసు(కంచర్ల గోపన్న) నాలుగు శతాబ్దాల కిందట జీవించిన నేలకొండపల్లిలోని ఆయన స్వగృహాన్ని, పక్కనే నిర్మాణంలో ఉన్న నూతన ధ్యాన మందిరాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సందర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు లతో కలిసి అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. భక్త రామదాసు వినియోగించిన బావిని స్వయంగా పరిశీలించారు. అప్పటి విశేషాలను అ-ర్చకులు, స్థానికుల ద్వారా తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, కొప్పుల చంద్రశేఖర్ రావు, వెన్నపూసల సీతారాములు, బొడ్డు బొందయ్య, నాగేశ్వరరావు, చిత్తూరి అచ్చయ్య, మామిడి వెంకన్న, వేగినేటి లక్ష్మీ నరసయ్య, బచ్చలకూరి నాగరాజు, మైసా శంకర్, షేక్ మదర్ సాహెబ్, అంజిని, బోయిన వేణు, సీత, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైరా పర్యాటక కేంద్రం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు...

(మొదటి పేజీ తరువాయి)



పర్యాటక కేంద్రంలో పర్యాటకులు సందర్శన అనంతరం వచ్చి కూర్చునే విధంగా నైట్ ఉండే విధంగా వసతి భవనాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా వైరా పర్యాటక కేంద్రం వద్ద ,సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు, పర్యాటక కేంద్రంలో బోటింగ్ రిసార్ట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు, దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంలోని టూరిజం గుర్తిండిపోయే విధంగా రాష్ట్ర ప్రభుత్వం టూరిజం అభివృద్ధికి నిధులు కేటాయించడం జరుగుతుందని వారు తెలిపారు ,సీతారామ ప్రాజెక్టు ద్వారా రాజీవ్ కెనాల్ ద్వారా ఎన్ఎస్పి కాలువ ద్వారా గోదావరి జలాలు తీసుకొచ్చి వైరా రిజర్వాయర్లోకి అందించడం జరుగుతుందని, బ్యాలెన్స్ రిజర్వాయర్ గా వైరా రిజర్వాయర్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పర్యాటక చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్,బోర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, ,పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలకు చర్యలు
- 100% ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, చెక్ అప్ నిర్వహించాలి
- టిఫా స్కానింగ్ యంత్రాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి
- గర్భిణీ స్త్రీల అందించే వైద్య సేవల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-12 అక్షరం న్యూస్:** మన జిల్లాలో ఉన్న గర్భిణీ మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధికంగా సురక్షిత ప్రసవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గర్భిణీ స్త్రీల అందించే వైద్య సేవల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అద్భుతంగా వైద్య సేవల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఏం.ఎన్.ఏం , ఆశా కార్యకర్తలను వినియోగించుకుని గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ 100% పూర్తి చేయాలని, ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా 3 సార్లు ఏ.ఎన్.సి చెక్ అప్ చేసుకొని అవసరమైన టీకాలు వేయించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పెద్దపెల్లి మాత శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం, మంథని లోని ఎంసిహెచ్, గోదావరిఖని లోని జనరల్ ఆసుపత్రి లలో అత్యధిక ప్రసవాలు సురక్షితంగా జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలు ప్రైవేట్ ఆస్పత్రులలో అనవసరంగా డబ్బులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని , మన ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. పెద్దపల్లి , గోదావరిఖని ఆస్పత్రులలో టిఫా స్కానింగ్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని అవసరమైన గర్భిణీ మహిళలు వీటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. .

ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ , జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాణిశ్రీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితా రూపకల్పన



**పెద్దపల్లి ప్రతినిధి అక్షరం న్యూస్:** జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీల వారీగా ముసాయిదా ఓటరు జాబితా పకడ్బందీగా రూపోందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితా రూపకల్పన పై సంబంధిత అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహించే అవకాశం ఉందని , దీనికి అవసరమైన ముసాయిదా ఓటర్ జాబితా గ్రామాల వారీగా రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.

పార్లమెంట్ ఎన్నికల ఓటర్ జాబితా ప్రకారం గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ జాబితా సవరణకు చర్యలు తీసుకోవాలని, 18 సంవత్సరాల నిండిన అర్హులైన నూతన ఓటర్లను నమోదు చేయాలని, అదే సమయంలో మరణించిన వారి ఓటు వివరాలు తొలగించాలని, గ్రామాల్లో బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ముసాయిదా ఓటర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణ కృషి చేయాలని అన్నారు. గ్రామాలలో వన మహొత్సవం కింద నిర్దేశించిన మొక్కల లక్ష్యం పూర్తి చేయాలని, మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, డివిజినల్ పంచాయతీ అధికారులు ఎంపీడీవోలు ,మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ చేశారంతే...!!!



(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం రాష్ట్రంలో 60 కొత్త మున్సిపాలిటీలలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా కొనసాగుతుంది.

**ఇన్చార్జిలతో ఇబ్బందులు...**

మున్సిపాలిటీలలో కమిషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారి, ఇంజనీరింగ్ అధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్, అకౌంటెంట్ పోస్టులు చాలా కీలకమైనవి. కొత్తగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేసినప్పటికీ అవసరమైన కీలక పోస్టులు ప్రభుత్వం మంజూరు చేయలేదు. కొత్త మున్సిపాలిటీలకు కేవలం కమీషనర్లను మాత్రమే పోస్టు లేకపోయినా నియమిస్తున్నారు. మిగతా పోస్టులకు పక్కన ఉన్న మున్సిపాలిటీల అధికారులను ఇన్చార్జిలుగా నియమిస్తున్నారు. కొత్త పోస్టులు మంజూరు చేయకపోవడంతో ఒక్కరే రెండు మూడు మున్సిపాలిటీలకు ఇన్చార్జిగా ఉండటం వల్ల సకాలంలో పనులు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పట్టణంలో సమస్యలు మరింత పెరిగిపోగా అభివృద్ధి కుంటుపడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాము కొనసాగుతున్న స్థానంలో కూడా తమ విధులకు న్యాయం చేయలేకపోతున్నామని పలువురు అధికారులు మధన పడుతున్నారు. మున్సిపాలిటీలలో అవసరమైన అధికార యంత్రాంగం లేకపోవడం వల్ల క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరవడంతో సమస్యలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారింది. ఉన్న అధికారులతో పని చేయించడం కమిషనర్లకు తలకు మించిన భారంగా మారుతుంది.

**వేతనాలకు జనరల్ నిధులు...**

కొత్త మున్సిపాలిటీలకు అవసరమైన కమిషనర్ తో సహా ఇతర పోస్టులు మంజూరు చేయకపోవడం వల్ల ఆయా పోస్టులలో పనిచేసే అధికారులకు మున్సిపల్ జనరల్ నిధుల నుండి వేతనాలు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఆయా అధికారులకు లక్షల్లో వేతనాలు ఉండటం వల్ల జనరల్ నిధులు వేతనాలకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. ఈ నేపథ్యంలో జనరల్ నిధులు ఇతర అభివృద్ధి పనులకు కేటాయించలేని పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని మున్సిపాలిటీలలో వేతనాలతో పాటు కరెంటు బిల్లులు ఇతర ఖర్చులు కారణంగా లోటు బడ్జెట్ ఏర్పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేసి వదిలేయడమే కాకుండా, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన పోస్టులు మంజూరు చేసి, సిబ్బందిని వెంటనే నియమించి పట్టణ అభివృద్ధి కోసం తోడ్పాటుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన పనుల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధికారులు, ఏ ఏ స్టాల్స్ పెడుతున్నది, స్టాల్స్ పొడవు ఎంత వెడల్పు ఎంత తీసుకుంటున్నది అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ శాఖలచే ఎన్ని స్టాల్స్ ఏర్పాటు చేయాల్సింది అధికారులకు వివరించారు. ప్రతి స్టాల్లో ఫ్లెక్సీ, బ్యానర్స్ ప్లాస్టిక్ రహితంగా ఉండాలన్నారు. శాఖల వారీగా స్టాల్ నెంబర్స్ ఇచ్చి వాటిలో ఎటువంటి పొరపాట్లు రాకుండా చూడాలన్నారు. ఏ స్టాల్స్ లో ఏ తరహా ప్రదర్శిస్తుంది, ఏ విషయానికి సంబంధించినవి ప్రదర్శిస్తున్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## అవయవదానం' ప్రతిజ్ఞ చేసిన సజ్జనార్ ఐపీఎస్ హర్షం వ్యక్తం చేసిన జక్కం మారుతి



**జ్యోతి నగర్ ఆగస్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఐపీఎస్ అవయవ దానం చేస్తానని ప్రతిజ్ఞ చేసి, ప్రాణాపాయస్థితిలోనున్న మరికొందరికి తన అవయవాలతో బతికించగలిగే మహత్తర నిర్ణయానికి జక్కం మారుతి సీనియర్ పాత్రికేయులు మరియు తెలంగాణ రాష్ట్ర గాండ్ల కులవృత్తి నూనె ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు. మీరు సముచిత నిర్ణయాల మహోన్నతులు మీ అడుగుజాడల్లో మరెందరికో స్ఫూర్తిదాయకము తో ముందుకు రావాలని కోరారు. మనిషి మృతి చెందిన తర్వాత ఎందుకు పనికిరాని అవయవాలు దానం చేయడం వల్ల మరికొందరికి జీవం పోస్తాయని ఆయన అన్నారు. సజ్జనార్ లాంటి అధికారులు ముందుకు వచ్చి ఇలాంటి నిర్ణయం ప్రకటించినందువల్ల అనేకమంది అధికారులు సామాన్యులు కూడా అవయవ దానం చేయడానికి ముందుకు వస్తారని ఆయన ఆకాంక్షించారు.

## ఎన్సీపీ పార్టీ లో ప్రగతి నగర్ మహిళల చేరిక..

**- విస్తృతమవుతున్న పార్టీ కార్యకర్తలు**



**జ్యోతి నగర్ ఆగస్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్సీపీ పార్టీ మహిళా నాయకురాలు పొన్నం రజిత యాదవ్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ కు చెందిన కొంతమంది మహిళలు సోమవారం ఎన్సీపీ పార్టీలో చేరారు . ఈ చేరికల కార్యక్రమానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు పార్టీ కండువాలు కప్పి ఎన్సీపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఆదేశాలతో రామగుండం కార్పోరేషన్ 39వ డివిజన్ , ప్రగతి నగర్ కు చెందిన మహిళలను పార్టీలో చేర్చుకోవడం జరిగిందని, మేము ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడతామని మాపై ఉన్న నమ్మకంతో పార్టీలో చేరిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికార పక్షాన్ని నిలదీస్తామని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు, మహిళా నాయకురాలు పొన్నం రజిత యాదవ్, అర్కుటి పద్మ, మేకల రాజేశ్వరి, నూనె కనుక లక్ష్మీ, గుంటి జయమ్మ, తుంగ పోచమ్మ, ఇరుకుల లక్ష్మీ, దేశబత్తుల రజిత, ఇర్ఫానా తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పదవ తరగతి విద్యార్థి మృతి



**జ్యోతి నగర్ ఆగస్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం ఎన్టిపిసి సెయింట్ క్లైర్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న సాహితీ కి ఆదివారం రాత్రి గుండెపోటు రావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు.ఎన్ టి పి సి పెర్మనెంట్ టౌన్షిప్ కి చెందిన ఉద్యోగి రాజలింగం కూతురు సాహితీ పదవ తరగతి చదువుతుంది ఆదివారం రాత్రి ఇంట్లో ఉండగానే ఆకస్మికంగా అనారోగ్యానికి గురై గుండెపోటు రావడం తో వెంటనే స్థానిక ఎన్టిపిసి ధన్వంతరి ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకువెళ్లగా ఆమె పరిస్థితి విషమంగా ఉందని స్థానిక వైద్యులు తెలిపారు. వెంటనే చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలోనే మృతి చెందింది, పదవ తరగతికి చెందిన విద్యార్థికి గుండెపోటు రావడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, బాలిక మృతికి సంతాపంగా సెయింట్ క్లైర్ హైస్కూల్ కు సోమవారం సెలవు ప్రకటించి సంతాపం వ్యక్తం చేశారు.

# నల్ల వజ్రం కీర్తి పురస్కారం అవార్డు అందుకున్న తాళ్లపల్లి నారాయణ






**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 12 అక్షరం న్యూస్:** అంతర్జాతీయంగా అంతర్రాష్ట్రీయంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన తార ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఆగస్టు 10, 11 తేదీల్లో నిర్వహించిన జాతీయస్థాయి కళోత్సవానికి రామగిరి మండలం కి చెందిన తాళ్ళ పల్లి నారాయణ అవార్డు నల్ల వజ్రం కీర్తి పురస్కారం అవార్డు అందుకున్నారు.ఆయన కొలిండియా లో 3 సార్లు గోల్డ్ మెడల్,3 సార్లు సిల్వర్ మెడల్ ,గత సంవత్సరం తిరుపతి లో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ నిర్వహించిన కార్యక్రమం లో 2023 సంవత్సరానికి గాను లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారు. నల్ల వజ్రాలగని సింగరేణితో పేగు బంధం, అనుబంధం కలిగి వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని నల్లవజ్రం కీర్తి పురస్కారం అందించిసత్కరించడం జరిగింది అని తార ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు,అంతర్జాతీయ కళాకారులు సంకె రాజేష్ తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ అవార్డు అందుకున్న సందర్భంగా తాళ్ళ పల్లి నారాయణ ను ఆర్ జి త్రీ జి ఎం సుధాకర్ రావు, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు జి.ఎం వెంకటేశ్వర్లు, ఎస్ ఓ టు జి ఎం రఘుపతి, పర్సనల్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, సివిల్ డీజీఎం రాజేంద్రప్రసాద్ , డివై ఎస్సీ ఈ రామకృష్ణ , ఐ ఎన్ టి యు సి ఆర్జీ 3 ఉపాధ్యక్షులు కోటా రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు ఎమ్మార్సీ రెడ్డి , ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సత్రం సమ్మయ్య, జిఎం ఆఫీస్ ఫీట్ సెక్రెటరీ రవి,శ్రీను,పోషయ్య, సివిల్ డిపార్ట్మెంట్ పంపు డ్రైవర్లు వాళ్ళ ఆపరేటర్లు పాల్గొని అభినందించడం జరిగింది.

# భరతమాత బిడ్డలుగా దేశబక్తి చాటాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిది...



**- బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..**

**జ్యోతి నగర్ ఆగస్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** భరతమాత బిడ్డలుగా దేశబక్తి చాటాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క భారతీయ పౌరుడి మీద ఉందన్నారు బిజెపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి.

భారత ప్రధాని పిలుపు మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మహనీయుల విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు.

గాంధీ మరియు అంబేద్కర్ విగ్రహాలని శుభ్రం చేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.... దేశం మనకేమి ఇచ్చింది అని కాకుండా, దేశానికి మనం ఎం చెసామనే నినాధంతో భారతపౌరులు ముందుకెల్లాలని అన్నారు.. హక్కుల కోసం పొరాడడమే మన భాధ్యత కాదని, దేశాన్ని కాపాడుకోవడం కూడా మన భాధ్యతనేనని అన్నారు.. దేశంకోసం,ధర్మంకోసం పనిచేస్తూ పేద బడుగు బలహీన వర్గాల అబ్యున్నతి కోసం పనిచేస్తున్న, భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుని భారతీయ జనతా పార్టీ శిరసావహిస్తున్నదని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రతీఒక్కరూ మన వంతు భాధ్యతగా స్వాతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీ ఒక్కరి ఇంటీపైన జాతీయ జెండాని ఆవిష్కరించాలని కోరారు.. ఈ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఎన్.టి.పీ.సి ,ఆర్.ఎఫ్.సి.ల్,సింగరేణి కంపెనీల యాజమాన్యం కార్మికులకి జాతీయ జెండాలని అందించి కార్మికులలో, కార్మిక కుటుంబాలలో జాతీయతాభావం పెంపొందించేవిధంగా కంపెనీల యాజమాన్యం ముందుకు రావాలని కోరారు..... దేశభక్తిని చాటే ఈ మహోత్తర కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, గాండ్ల ధర్మపురి, కాసిపేట శివాజీ మండల అధ్యక్షులు కోడూరు రమేష్,గుండబోయిన భూమయ్య,మిట్టపల్లి సతీష్,గొపగాని నవీన్ గౌడ్ నాయకులు పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మీనారాయణ,బూడిద రమేష్,అందే రాజ్ కుమార్,పంగ రవి,తడగొండ నరసయ్య,మచ్చ విశ్వాస్,తోట కుమారస్వామి, బాసబోయిన వాసు,భాస్కర్,దాసరి ఉషాల్, గుండబోయిన సతీష్,మామిడి వీరేశం,అజయ్ గంధం, బియ్యాల మహేందర్,బలరాం,కుమ్మరి తిరుపతి, రాకేశ్,మెరుగు శ్రీనివాస్, బరుపటి నారాయణ,పెంద్యాల రఘు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మెడిసిన్ విద్యార్థిని చెక్ అందజేత



**జ్యోతి నగర్ ఆగస్టు 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41 డివిజన్ గాంధీనగర్ కు చెందిన గద్దల సాయి సుదీక్ష హైదరాబాదులో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థినికి గత 31 నెల నుంచి 2000 రూపాయల ప్యాకెట్ మనీ ప్రతినెల మొదటి వారం అందిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం సాయి సుదీక్ష ఇంటికి వెళ్లి 2000 రూపాయల చెక్ ను అందజేసినట్లు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ గత 31 నెల నుంచి ఇచ్చిన మాట తప్పకుండా సేవ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో ప్రతి నెల సాయి సుదీక్ష కు చెక్ రూపంలో 2000 రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ప్యాకెట్ మనిగా సాయి సుదీక్షకు 62000 రూపాయలు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ తరపున ప్యాకెట్ మని అందజేయడం జరిగిందని ఈకార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని మల్లేష్ ఆనందం వ్యక్తం చేశారు. నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు గమనించిన నా మిత్రుడు వరంగల్ వాసి కన్నబోయిన రమేష్ యాదవ్ గారు ఆగస్టు నెల తనవంతుగా సాయి సుదీక్ష కు పాకెట్ మనీ 2000 రూపాయలు ఇస్తానని ముందుకు వచ్చారని వారి ప్రాంతం కాకున్న కూడా సహాయం చేయాలని గొప్ప మనసుతో 2000 రూపాయలు అందజేసినందుకు వారి యొక్క దాతృత్వానికి సాయి సుదీక్ష తరుపున మరియు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిజేస్తున్నానని ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు రెండు నెలల క్రితం సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన చాంద్ బి అమ్మ ఇల్లు నిర్మాణం కోసం కూడా కన్నెబోయిన రమేష్ యాదవ్ గారు సహాయం అందించారని మడిపెల్లి మల్లేష్ గుర్తు చేశారు.

# ప్రథమ చికిత్స చేయు ఆర్ఎంపీలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**- చికిత్స కేంద్రం బోర్డుపై ప్రథమ చికిత్స కేంద్రం అని ఉండాలి...**
**- పేరు ముందు డాక్టర్ అని రాయకూడదు...**
**- స్వయంగా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకూడదు...**
**- మందుల చిట్టీలు రాయకూడదు...**
**-సెలైన్ బాటిల్స్ ఎక్కించకూడదు...**
**- రోగులకు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించకూడదు...**
**- రోగులను ప్రలోభపరిచి కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫార్సు చేయకూడదు...**
**- లేనిచో చట్టపరమైన చర్య తప్పవు...**
**- డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ప్రభుత్వ వైద్య నోడల్ అధికారి...**



**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు12/అక్షరం న్యూస్:** గార్ల పోలీస్ స్టేషన్ లో ఎస్సై జీనత్ కుమార్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించి,పరిమితులపై అవగాహన కల్పించిన ప్రభుత్వ వైద్య నోడల్ అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్. ఆర్ఎంపి,పిఎంపి లతో సమావేశమై గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్ ఏం పి / పి ఏం పి పరిమితికి మించిన వైద్యం చేస్తున్నారని, దానివల్ల ప్రజలు వివిధ రకములుగా అనారోగ్యం పాలగుట , కొన్ని చోట్ల పరిస్థితులు విషమించి ప్రాణాలు కోల్పోయినట్లుగా ఆరోపణలు రావటంతో మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై జీనత్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వ నోడల్ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాధవ్, మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాలలో ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్ ఏం పి,పి ఏం పి లు ల్యాబ్ , ఎక్స్ రే , పార్మసి నిర్వాహకులతో పరిమితులపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఎస్సై జీనత్ కుమార్ మరియు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అత్యవసర సమయాల్లో నిత్యం అందుబాటులో ఉంటు ప్రథమ చికిత్స అందిస్తున్న వారిని అభినందించారు . కానీ కొందరి పరిమితికి మించిన వైద్యం అందించడం వల్ల ప్రజలకు ఆరోగ్య తలెత్తుతున్నాయన్నారు. అలా ఏవరు పరిమితికి మించిన వైద్యం అందించకూడదని, అమాయక ప్రజల ఆరోగ్యాలతో ఏవరు ఆడుకోకుడదని అన్నారు. ప్రథమ చికిత్స కేంద్రాలు గ్రామీణ ప్రజల ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులను ద్రుష్టి ఉంచుకుని ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. చికిత్స కేంద్రం బోర్డుపై కేవలం "ప్రథమ చికిత్స కేంద్రం" లేదా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అని వ్రాయాలన్నారు. పేరుకు ముందు డాక్టర్ అని వ్రాసుకోకూడదని అన్నారు.స్వయంగా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుట, ఇంజక్షన్ లు వేయుట,ఐవి స్టాండ్ లు, మందుల చిట్టిలు ఇచ్చుట , సెలైన్ బాటిల్స్ ఏక్కించుట, ఇన్ పేషెంట్ బెడ్ నిర్వహించుట వంటివి చేయకూడదని అన్నారు .రోగులకు ఇన్ పేషెంట్ వైద్యం, ల్యాబ్ (రక్త మూత్ర పరీక్షల) నిర్వాహణ చేయకూడదని సూచించారు . రోగులకు హై డోస్ అంటిబయేటిక్స్ , స్టీరాయిడ్స్, నొప్పికి సంబంధించిన మందులు వాడటం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. రక్త, మూత్ర పరీక్షలు, లింగ నిర్ధారణ, అబార్షన్లు చేయుట,డెలివరీలు, కాన్పులు నిర్వహించుట వంటివి చేయకూడదని అన్నారు .రోగులను ప్రలోభపరిచి అనవసరంగా కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫార్స్ చేయకుడదన్నారు .గర్భిణి స్త్రీలకు సాధారణ ప్రసవాలకు ప్రోత్సహించాలని సూచించారు .అందరు అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య అధికారుల అకస్మి తనిఖీల సమయంలో పరిమితులు ఉల్లంఘించిన వారిపై క్లినికల్ ఏస్టబ్లీష్మెంట్ రిజిస్ట్రేషన్ అండ్ రేగ్యూలేషన్ యాక్ట్ 2010/11 ప్రకారం చట్టపరమైన చర్య తీసుకుంటారని సూచించారు .కావున ఏవరు నిబంధనలు ఉల్లంఘించకుండా ఆరోగ్య తెలంగాణ మరియూ ఆరోగ్య భారతావనికై సహకరించాలన్నారు.

# గురుకులాల భద్రత మన అందరి బాధ్యత

**- సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్**



**మంథని, ఆగస్టు 12: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గురుకులాల భద్రత మన అందరి బాధ్యత అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. సోమవారం మంథనిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ను పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మూత్రశాలలను, స్నానపు గదులను , పడక గదులను, భోజన శాలను , తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల చేతిలోనే ఈ దేశ భవిష్యత్తు ఉందని.. బాలలు విద్యపై అధిక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులు మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారిని కంటికి రెప్పల్లా కాపాడాలని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు, నూతన భవనాల నిర్మాణం కోసం తమ వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థులు వర్షాకాలం, శీతాకాలం దృష్ట్యా స్నానానికి వేడి నీళు కావాలని అడిగారని, వారి సమస్య పరిష్కారానికి ఎన్టిపిసి హెచ్ ఆర్ అధికారులతో మాట్లాడి వేడి నీరు సరఫరా చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్వైజర్ , సమతా సైనిక దళ్ నాయకులు చందనగిరి కుమార్, ఆత్రం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలంటే విద్యార్థి దశే సరైన దశ

**- బాలయేసు పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజ్**



**దేవరుప్పుల,ఆగస్ట్12(అక్షరం న్యూస్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు పాఠశాలలో సోమవారం రోజున నషా ముక్త్ భారత్ అభియాన్ పై విద్యార్థులు సామూహికంగా ఐక్యమై ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కారక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్. జేసురాజ్ అధ్యక్షత వహించగా పాఠశాల విద్యార్థిని శృతి విద్యార్థుల ద్వారా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.అనంతరం బ్రదర్.జేసురాజ్ మాట్లాడుతూ జిల్లాను మరియు రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చాలంటే విద్యార్థి దశ నుండే విలువలతో కూడిన జీవితాన్ని కొనసాగించాలని, విద్యార్థి దశే సరైన దశ అని అప్పుడే జిల్లా మరియు రాష్ట్రం అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాజా,మదన్ మోహన్,మహేష్, కృష్ణ,పాషా,మాధవి,విజయలక్ష్మి మరియు సరిత తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ జయంతి వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 12:** గ్రంథాలయ పితామహుడు ప్రొఫెసర్ ఎస్.ఆర్.రంగనాథన్ జయంతి వేడుకలను మండల కేంద్రం లోని గ్రంథాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథాలయాధికారి డి. ధనలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయాధికారి డి.ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్ పుట్టిన రోజయిన ఆగస్టు 12వ తేదిని జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా నిర్వహిస్తున్నామని, 1931లో ఆయన గ్రంథాలయ పంచ సూత్రాలు వెలువరించారని ఆమె తెలిపారు. పుస్తకం ఉన్నది అవసర నిమిత్తం. ప్రతీ పౌరుడికి పుస్తకం ఉంటుంది. ప్రతీ పుస్తకానికి పాఠకుడుంటాడు. పాఠకుడి సమయం ఆదాచేయాలి, గ్రథాలయం పెరిగే వ్యవస్థ అనే పంచ సూత్రాలను ఆయనవెలువరించారని అన్నారు. గ్రంథాలయం అనేది ఏమిటో.. అది దేనికి ఉందో.. గ్రంథాలయ ఉద్యోగులకు దిశానిర్దేశం పంచ సూత్రాలు ఉపయోగపడతాయి అన్నారు ఈ కార్యక్రమంలో లింగమూర్తి, బాలరాజు, రాజకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఐ.పీ.ఎస్. పాఠశాల విద్యార్థుల ప్రతిభ




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగష్టు 12, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 11వ తేదీన ఆదివారం హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో జి. రిషి వర్ధన్,జి హర్షవర్ధన్ కుంగ్ ఫూ విభాగంలో బంగారు పతకాలు సాధించారు.ఐ.పీ.ఎస్. పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మార్షల్ ఆర్ట్స్ ద్వార మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని, తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహద పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.